# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి


తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 20 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 308 | పేజీలు 05 | వెల : 6/-


## నిర్వహణ భారం...
# అప్పుల మయం...





- తడిసిమోపెడవుతున్న జీపీల నిర్వహణ..
- అప్పుల పాలవుతున్న జీపీ సెక్రటరీలు..
- ఆందోళనలో పంచాయతీ సెక్రెటరీలు..
- నిధుల విడుదల చేయాలని వేడుకోలు..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నాటి నుండి గ్రామ పంచాయతీల నిర్వహణ భారంగా మారి అప్పుల ఊబిలో చిక్కుకొని సెక్రెటరీలు పంచాయతీ కార్యదర్శులు స్వతహాగా అప్పులు చేసి పనులు నిర్వహిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి విన్నవించినా లాభం లేకుండా పోతుందని వారు ఆవేదన చెందుతున్నారు. గ్రామాలలో వీధిదీపాల నిర్వహణ, త్రాగునీటి కొరత నివారణ, చెత్త సేకరణకు ట్రాక్టర్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ వంటి పనులకు కార్యదర్శులు అప్పులు తెచ్చి మరీ పనులు చేయిస్తున్నారు. సర్పంచ్‌ల కాలంలో వారు సైతం అప్పులు చేసి గ్రామ పంచాయతీ నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించగా ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో కార్యదర్శులు సైతం అప్పులు చేసి సతమతమవుతున్నారు. నిధుల లేమితో నిర్వహణ పంచాయతీ కార్యదర్శులకు కత్తి మీద సాములా మారింది. ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీల నిర్వహనకు నిధులు రాకపోవడం, గ్రామాల్లో వసూలవుతున్న పన్నులు సిబ్బంది జీత భత్యాలకు కూడా సరిపోకపోవడంతో గ్రామ పంచాయతీల నిర్వహణ కార్యదర్శులకు పెను సవాలుగా మారింది. దీంతో గ్రామ పంచాయతీల నిర్వహణకు నిధులు సమకూర్చి గ్రామాలలో పనులు చేపడుతున్నారు. వేతనాలు అందక చిన్న ఉద్యోగులు అలమటిస్తున్నారు. ఒకవైపు పాలకవర్గాలు లేక, ఇంకోవైపు నిధులు లేక పంచాయతీలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ప్రభుత్వం నెలకు రూ.230 కోట్ల చొప్పున పంచాయతీలకు నిధులు విడుదల చేసేది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మిగతా 5లో..



# ఓటరే దేవుడు..

5లో..

# ఎవరిని గెలిపిస్తాడో..?

- ఎన్నికల ఫలితాలపై అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్..
- ఉమ్మడి మెదక్ జిల్లాపై భారీగా బెట్టింగులు

# క్యాబినెట్‌కు ఈసీ ఓకే

- నేడు భేటీ..అయితే షరతులు వర్తిస్తాయి
- విభజన సమస్యలు, రుణమాఫీపై చర్చించకూడదు
- ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులెవ్వరూ రాకూడదు
- నిబంధనలు విధించిన ఎన్నికల సంఘం
- సర్కార్‌పై బీఆర్ఎస్, బీజేపీ విమర్శలు
- విపక్షాలపై కాంగ్రెస్ ఎదురుదాడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రెండు రోజులుగా రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన మంత్రివర్గ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు అనుమతించింది. అయితే షరతులు వర్తిస్తాయని పేర్కొంది. ఈసీ ఆమోదం తెలపడంతో మంత్రివర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం సర్క్యులర్ జారీ చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జూన్ 4న ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మంత్రివర్గ సమావేశంలో అత్యవసర అంశాలు మాత్రమే చర్చించాలని ఈసీ కండీషన్ పెట్టింది. తక్షణం అమలు చేయాల్సిన వాటి మీద మాత్రమే సమావేశం నిర్వహించాలని స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు రైతు రుణమాఫీ, ఉమ్మడి రాజధాని హైదరాబాద్ తదితర విభజన సమస్యలపై ఈ భేటీలో చర్చించకూడదని ఈసీ తేల్చి చెప్పింది. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికారులెవ్వరూ మంత్రివర్గ సమావేశంలో పాల్గొనకూడదని షరతు విధించింది. రాష్ట్రంలో మే 13న లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత క్యాబినెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను అనుమతి కోరింది. ఈ అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అధికారులకు ఆయన విన్నవించారు. ఈసీ నుంచి అనుమతి వస్తుందనే నమ్మకంతో శనివారం సమావేశానికి ఏర్పాట్లు చేశారు. చివరి వరకు అనుమతి రాకపోవడంతో అది రద్దయింది. ఈ క్రమంలో సీఎం మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎట్టకేలకు ఈసీ పలు కండీషన్లతో అనుమతించింది. ప్రకృతి వైపరీత్యాలు మొదలగు అత్యవసర అంశాలపై మాత్రమే చర్చించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో కీలక అంశాలేవి అజెండాలో లేకుండానే మంత్రివర్గ సమావేశం సోమవారం సాదాసీదాగా జరగనుంది.

### రాజకీయ రంగు పులుముకున్న క్యాబినెట్

రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు రాజకీయ రంగు పులుముకుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ప్రభుత్వం సుప్తచేతనావస్థలో ఉంది. ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో రెండు నెలలుగా విధానపరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. ఫలితంగా అనేక సమస్యలు పేరుకుపోయాయి. సంక్షేమ పథకాలు ఆగిపోయాయనీ, క్షేత్ర స్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పలుమార్లు సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు నిరసన కార్యక్రమాలు సైతం చేపట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు లోపు రూ.2లక్షల రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళికతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు సీఎంను కలిసి విన్నవించారు. కోడ్ పేరు చెప్పి కాంగ్రెస్ సర్కార్ సమస్యల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వారు ఆరోపించారు. అయితే విపక్షాల విమర్శలను కాంగ్రెస్ తిప్పికొట్టింది. ఎన్నికల కోడ్ ఉందని తెలిసి కూడా బీఆర్ఎస్, బీజేపీలు పదే పదే రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల గురించి రాద్ధాంతం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాజకీయాలు మాని అభివృద్ధిలో కలిసి రావాలని హితవు పలికింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య దుమారం లేపిన క్యాబినెట్ మీటింగ్ ఎట్టకేలకు షరతులతో ఈసీ అనుమతివ్వడంతో సోమవారం జరగనుంది. ఈ సమాశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నేడు ఐదోదశ పోలింగ్..

**న్యూఢిల్లీ :** 2024 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మొత్తం 543 నియోజకవర్గాల్లో 379 నియోజకవర్గాలకు నాలుగు దశల్లో పోలింగ్ పూర్తయిం ది. ఐదోదశ పోలింగ్ సోమవారం 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 నియోజక వర్గాల్లో జరగనుంది. మొత్తం ఓటర్లు 8.95 కోట్ల మం దిలో 4.26 కోట్ల మంది మహిళలు, 5109 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 94, 732పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు కాగా, 9.47 లక్షల పోలింగ్ అధికారులు నియామకమయ్యారు. మొత్తం 49 నియోజకవర్గాల్లో మహారాష్ట్రలో 13, ఉత్తరప్రదేశ్‌లో 14, పశ్చిమబెంగాల్‌లో 7, బీహార్‌లో 5,ఝార్ఖండ్‌లో 3, ఒడిశాలో 5, జమ్ముకశ్మీర్‌లో 1, లద్దాఖ్‌లో 1 వంతున ఉన్నాయి. పలువురు ప్రముఖులు ఈ దశలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీయూష్ గోయల్, ఉజ్జల్ నికాం, కరణ్‌భూషణ్ సింగ్, ఎల్‌జెపి చీఫ్ చిరాగ్ పాశ్వాన్, జెకెఎన్‌సి చీఫ్ ఒమర్ అబ్దుల్లా, ఆర్‌జెడి నేత లాలూ ప్రసాద్ కుమార్తె రోహిణీ



ఆచార్య, సాధ్వీ నిరంజన్ జ్యోతి, సంతన్ ఠాకూర్, శివసేన శ్రీకాంత్ షిండే, తదితరులు ఐదో దశలో ఉన్నారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయనపై సమాజ్ వాది పార్టీ అభ్యర్థి

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
20-05-2024


## పెండింగ్ కేసులు నేషనల్ లోక్ అదాలత్ రోజున పరిష్కరించుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ సూచనల మేరకు ఈ రోజు తేదీ 18.05.2024 నాడు ఛైర్పర్సన్ కమ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ శ్రీమతి పి .లక్ష్మీ శారద కోర్టు ప్రాంగణము, మెదక్ లో సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ , మెదక్ అండ్ పోలీస్ ఆఫీసియల్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో "నేషనల్ లోక్ అదాలత్ పర్పస్ ఐడెంటిఫిడ్ అండ్ పెండెన్సీ కేసెస్ " కి సంబంధించి చర్చించడం జరిగింది మరియు "నేషనల్ లోక్ అదాలత్ తేది: 08.06.2024" రోజున జిల్లా కోర్ట్ ప్రాంగణం, మెదక్ నందు నిర్వహించబడుతుందని తెలియజేసారు. ఇట్టి జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులను మెదక్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకునే కేసులలో రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునే విధంగా పోలీస్ అధికారులు సహకరించాలని కోరారు. ఈ సదావకాశాన్ని ప్రజలు మరియు కక్షిదారులు వినియోగించుకుని ఎక్కువ మొత్తంలో రాజీ కుదుర్చుకునే మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, భార్యభర్తల కేసులు, కుటుంబ తగదాలు, బ్యాంకు కేసులు, చిట్ఫండ్ కేసులు, ఇన్సూరెన్సు కేసులు, ఎన్ ఐ యాక్ట్ కేసులు, సివిల్ కేసులు, క్రిమినల్ కేసులూ,తదితర కేసులలో రాజీ మార్గం ద్వారా పరిష్కరించబడే కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని నేషనల్ లోక్ అదాలత్ ని విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశంలో బి.బాలస్వామి సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, మెదక్బీ శ్రీ సి ఎచ్ జితేందర్ గారు, సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్బీ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా బలం బిఆర్ఎస్ కార్యకర్తలే..

### శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
### ముఖ్యఅతిథిగా హాజరైన జిఎంఆర్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ ఉమ్మడి పార్లమెంటు స్థానాన్ని భారీ మెజారిటీతో కైవసం చేసుకో బోతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజక వర్గస్థాయి కృతజ్ఞత సభ, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమా వేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు నియోజక వర్గంలో జరిగిన ప్రతి ఎన్నికలోనూ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకున్నామని తెలిపారు.ఇటీవల జరిగిన మెదక్ పార్ల మెంట్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు.భారీ మెజారిటీతో విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్య కర్తలు, నాయకులు,ప్రజా ప్రతినిధులు సిద్ధం కావాలని సూచించారు. గత పదేళ్లలో ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేశామని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయనన్ని పనులు పటాన్ చెరు నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.అభివృద్ధిని చూసి ఓటును అడగాలని కోరారు.దొంగ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతు రుణమాఫీ విషయంలో మీన మేషాలు లెక్కిస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పండ్ల కోసం మంజూరైన రూ.400 కోట్లనిధులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలు పనికి రావని అన్నారు. ఈ సమా వేశంలో ఎంపీపీలు దేవానందం,ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ రెడ్డి, పుష్పా నగేష్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సోమిరెడ్డి, దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల పక్షాన నేనున్నాను.. ధైర్యంగా ఉండండి..

### మెదక్ బిజెపి ఇంఛార్జి , జడ్పిటిసి పంజావిజయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా మండల కేంద్రంలో గల అవుసులపల్లి గ్రామంలో చెక్ డ్యాం మరమ్మత్తులు సరిగ్గా చేయకపోవడం వల్ల నాయకుల కాంట్రాక్టర్ లోపం వల్ల రైతులు తీవ్ర నష్టానికి గురై పంటలు వేయకపోవడం డ్యాములో ఒక నీటి చుక్క లేకపోవడం వల్ల రైతులు కన్నీటి పాలయ్యారు ఇది తెలిసిన నిజాంపేట్ జడ్పిటిసి,మెదక్ అసెంబ్లీ బిజెపి ఇంఛార్జి పంజ.విజయ్ కుమార్ గారు బిజెపి నాయకులు రైతుల తో చెక్ డాం దగ్గరికి వెళ్లి రైతులను ఓదార్చి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఎస్సి గారికి మాట్లాడడం జరిగింది రైతుల పక్షాన నేను మీకు ఉన్నాను.అంటూ భరోసానిచ్చి మరమ్మత్తులు జరిగే తట్టు చూస్తానని మాట ఇవ్వడం జరిగింది.రైతులు సంతోషించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు కల్కి నాగరాజు ప్రధాన కార్యదర్శి సుంకోజి రాజు ఆకుల రాము అంకం శ్రీనివాస్ అల్లం మధు ఉపేందర్ వేణు గోపాల్ రావు కృష్ణారెడ్డి బుద్ధి ఆంజనేయులు దుర్గాప్రసాద్ చింతల శ్రీనివాస్ శంకర్ గౌడ్ రైతులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# త్రిబుల్ ఐటీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడానికి గల ఆంతర్యం ఏమిటో

### రేవంత్ రెడ్డి సర్కార్ కు పి డి ఎస్ యు సూటి ప్రశ్న

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



త్రిబుల్ ఐటి నోటిఫికేషన్ ఇప్పటి వరకు ఇవ్వకపోవడానికి కారణాలేంటని పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలయ్యాయని, ఫలితాలు విడుదలై నేటికీ 20 రోజులు గడిచిపోయాయినా ఇప్పటివరకు త్రిబుల్ ఐటీ నోటిఫికేషన్ ఇవ్వకపోవడంలో గల ఆంతర్యం ఏమిటో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నామన్నారు. ఫలితాలు విడుదలయ్యాక వెంటనే నోటిఫికేషన్ ఇస్తే త్రిబుల్ ఐటీలో అనేకమంది పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే అవకాశం ఉంటుంది. ఈ నోటిఫికేషన్ రాకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు ఆందోళన గురవుతున్నారన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ గడువు ప్రక్రియ ముంచుకొస్తున్న తరుణంలో అనేకమంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కాబట్టి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోపక్క ఫీజుల దోపిడీ ధ్యేయంగా కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా అడ్మిషన్లు చేసుకుంటున్నాయని, వీటిని నియంత్రించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వీరి అడ్మిషన్లకు గండి కొట్టొద్దని కావాలని త్రిబుల్ ఐటీ నోటిఫికేషన్ ఆపినట్లు ఆరోపణలు వస్తున్నాయని, ఇదే కనుక నిజమైతే కెసిఆర్ ప్రభుత్వం లాగానే రేవంత్ రెడ్డి నేతృతంలోని కాంగ్రెస్ సర్కార్ కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకే కొమ్ముగాసినట్లు స్పష్టమవుతుందన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి పరీక్షల ఫలితాలు వెలువడిన వెంటనే త్రిబుల్ ఐటీ నోటిఫికేషన్ ఇచ్చి అక్కడ లేని సమస్య ఇక్కడ ఎందుకు వస్తుందో స్పష్టం చేయాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన త్రిబుల్ ఐటీ నోటిఫికేషన్ ఇవ్వాలని, అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి ల్యాప్ టాప్ ఇవ్వాలని, యూనివర్సిటీలకి రెగ్యులర్ విసి లను నియమించాలని, గతంలో యూనివర్సిటీలో జరిగిన అవినీతి అవకతవకలపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, నాయకులు సాయినాథ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసా..



### అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటాం
### జడ్పిటిసి పంజా విజయ్ కుమార్
### బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో గల అవుసులపల్లి పోలింగ్ బూత్ అధ్యక్షులు వెల్దుర్తి .సత్యం ఇటీవల బైక్ ఆక్సిడెంట్ లో కాలికి తీవ్ర గాయం ఐన కారణంగా నిజాంపేట్ జడ్పీటీసి , మెదక్ అసెంబ్లీ బీజేపీ ఇన్చార్జి పంజ. విజయ్ కుమార్ సత్యం ఇంటికీ వెళ్ళి పరమర్శించటం జరిగింది. విజయ్ కుమార్తో బీజేపీ నాయకులు మెదక్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి సుంకోజు.రాజు, సీనియర్ నాయకులు కల్కి. నాగరాజు, ఆకుల. రాము, మధు నాయకులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవాడలో గల రావుజీ సంఘం ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి అధ్యాపకులు రవికుమార్,గంగాధర్, నాగభూషణం,ముత్యం రెడ్డి,మల్లయ్య హాజరై మాట్లాడుతూ ఈరోజు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన నిర్వహించడం చాలా అభినందనీయమని వారు కొనియాడారు.ఆనాటి మా విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలలో ఉండడం చాలా గర్వంగా ఉందన్నారు.అనంతరం గురువులను పూలమాల శాలువాతో సత్కరించారు.ఆనాడు చదివిన చిలిపి జ్ఞాపకాలను నెమరు వేతెలిపారుసుకోవడానికి ఈ రోజు ప్రత్యేకంగా ఈ వేదికను ఏర్పాటు చేసిన మా పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సుందరయ్య జీవితం భావితరాలకు ఆదర్శం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె సుందరయ్య భావితరాలకు ఆదర్శంగా నిలిచారని సి పి యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు అన్నారు ఆదివారం మండల కేంద్రం లో సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్ర భాగాన నిలిచారని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య వందలాది మంది పేదలకు వేల ఎకరాల వ్యవసాయ భూమిని శాసనసభ్యునిగా, రాజ్యసభ సభ్యుడిగాపని చేసిన సమయం లో అందించారని ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిరారంబర జీవితాన్ని గడిపారని అన్నారు. సాదాసీదాగా జీవితాన్ని గడిపిన సుందరయ్య ఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని అన్నారు.సమగ్ర భూ పంపిణీ పై, నీటిపారుదల రంగంపై అనేక పుస్తకాలు రాశారని నేటికీ అవి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించి ఈ ప్రాంత ప్రజలను దొరలు, భూస్వాములు, రజాకార్ల దోపిడి నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేశారని అన్నారు. 1934వ సంవత్సరంలో తన సొంత గ్రామమైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా కొవ్వూరు తాలూకా లో అల గానపాడు గ్రామంలోవ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి వ్యవసాయ కూలీల హక్కుల కోసంఅలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. సిపిఎం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి సిపిఎం పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి,సిపిఎం మండల కమిటీ సభ్యులుగుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, దోస పాటి శ్రీను, ఎడమ పద్మ, నాయకులుకొండ శ్రీరాములు, గురజాల వెంకన్న,ఇండ్ల వెంకన్న, గురజాల చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ ఆగడాలను అరికట్టాలి

### ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి విజిలెన్స్ విచారణ పేరుతో అధికారులను, కార్మికులను వేధింపులు గురి చేస్తే సహించేది లేదని, విజిలెన్స్ ఆగడాలను అరికట్టాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి, శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు.శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జైపూర్ లోని ఎస్టిపిపి లో విజిలెన్స్ వేధింపులు భరించలేక అధికారి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కానీ, కార్మికులు కానీ విజిలెన్స్ అధికారులు విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం, రహస్య ప్రదేశాలలో విచారణ పేరుతో వారిని అవమానపరిచేలా వ్యవహరించడం సరైనది కాదన్నారు. సామాన్య అధికారులను, కార్మికులను ఇబ్బందులకు, వేదింపులకు గురి చేసే విజిలెన్స్ అధికారులకీ, సిబ్బందికి సింగరేణిలో జరుగుతున్న వేల కోట్ల రూపాయల పెద్దపెద్ద కుంభకోణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఏరియాలోని కార్మిక కాలనీలలో అంతర్గత బీటీ రోడ్లు వేయడంలో సింగరేణి ఏరియా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఏరియాలోని అంతర్గత బీటీ రోడ్లు కంకర తేలి, నడవడానికి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నదని తెలిపారు. వెంటనే రోడ్లను తిరిగి మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. గత రెండు, మూడు నెలల క్రితం ఏరియాలోని 3వ జోన్ లో రోడ్లు వేయడం జరిగిందని, మిగిలిన 1,2 జోన్లలో ఇంతవరకు రోడ్లు పనులు మొదలుపెట్టలేదన్నారు. వర్షాకాలం దగ్గర పడుతున్నందున వర్షాలు పడితే రోడ్ల పనులు నిర్వహించరాదని, సింగరేణి యాజమాన్యం, సివిల్ అధికారులు వెంటనే స్పందించి, అంతర్గత బిటి రోడ్లు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
### జూన్- 7 తారీఖు నుండి ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుంది

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



నేడు (మే 20 వ తేదీ సోమవారం) మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేడోక ప్రకటనలో తెలిపారు. పరిపాలన పరమైన కారణాల, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని కలెక్టర్ ప్రకటన లో కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
20-05-2024



# బాక్సింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని గ్రేస్ లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో వారియర్స్ బాక్సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాక్సింగ్ క్రీడ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సూచించారు. ఆదివారం శిబిరం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో బాక్సింగ్ క్రీడకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, పట్టణంలో బాక్సింగ్ శిక్షణను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపి, జాతీయ, రాష్ట్ర స్థాయిలో జిల్లాకు, పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పట్టణ పరిసర ప్రాంత క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. బాక్సింగ్ క్రీడా సెల్ఫ్ డిఫెన్స్ కు ఉపయోగపడుతుందని, కష్టపడితే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని తెలిపారు. క్రీడాకారులు క్రీడలు చక్కటి వాతావరణంలో నేర్చుకోవాలని సూచించారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్, వారియర్స్ బాక్సింగ్ అకాడమీల సంయుక్త నిర్వహణలో శ్రీకాంత్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండలానికి బాక్సింగ్ క్యాంప్ ఏర్పాటు చేసి, బాక్సింగ్ క్రీడా అనేది ప్రతి గ్రామానికి చేరే విధంగా తయారు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు లభిస్తే, మంచి ఫలితాలు తీసుకొచ్చి, రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నిట్టూరి మైసూర్, అధ్యక్షులు పాదం రవీందర్, కార్యదర్శి బోయిని రాజ్ కుమార్, కోచ్ జగత్ సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, ఎర్ర రాజు, మూడారపు శేఖర్, సునార్కర్ రాంబాబు, సంగి సది, పాషా, రాజేష్, అఖిల్, నిశాంత్, కిట్టు, ఆన్సర్, సాయి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం సంకల్పంతో ముందుకు సాగాలి

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థులు లక్ష సాధన దిశగా ముందుకు సాగాలని నిజామాబాద్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాల లో 42 రోజులపాటు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్ష ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆదివారం రోజు జరిగిన ఉచిత శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యం, సంకల్పబలంతో, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యా దేశ భవిష్యత్తు నిర్ణయిస్తుందని, మారుతున్న సమాజంలో ఉన్నత స్థానాలు ఎదిగేందుకు విద్యార్థులు విద్యాలో ప్రతిభ కనబరిచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఏబీవీపి పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు రేంజర్ల నరేష్ మాట్లాడుతూ ఏబీవీపీ విద్యార్థులలో దేశభక్తి నిర్మాణం చేసేందుకు కృషి చేస్తుందని విద్యార్థి ఉద్యమాలతో పాటు, సేవా నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపడుతుందని, ప్రతిభ ఉన్న పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకూడదని ఉద్దేశంతో విద్యార్థులకు ప్రత్యేక ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత శిక్షణ అందించిన అధ్యాపకులను ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నిర్వహణ కన్వీనర్ సాయికుమార్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దామ సునీల్, నగర అధ్యక్షుడు వెంకటకృష్ణ, సురేందర్ రెడ్డి, పూర్వ కార్యకర్తలు రాకేష్, స్వామి యాదవ్, విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్ టెస్ట్ కోసం సన్నద్ధ శిక్షణ శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

బ్లాక్ బెల్ట్ టెస్ట్ కోసం నిజామాబాద్ జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్నద్ధ శిక్షణ శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ లో గల బి ఎల్ ఎన్ గార్డెన్స్ లో నిజామాబాద్ ఆమెచర్ తైక్వాండో క్రీడాకారులకు జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ మనోజ్ ఆధ్వర్యంలోరెడ్, రెడ్ వన్ బెల్ట్ క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ, తైక్వాండో లో గల మెళకువలు సూచించారు. క్రీడాకారుల్లో ప్రతిభ సామర్థ్యలు పరిశీలించారు. ఇందులో ప్రతిభ నైపుణ్యతలు ప్రదర్శించిన వారిని వచ్చే నెలలో జరిగే పోటీలకు పంపనున్నట్లు కోచ్ మనోజ్ తెలిపారు.



# మట్టి అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మట్టిని అక్రమ రవాణా చేస్తున్న మూడు టిప్పర్లను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ నాగనాథ్ పేర్కొన్నారు. బోధన్ మండలంలోని బర్థిపూర్ గ్రామ శివారు ప్రాంతం నుండి అనుమతులు లేకుండా వ్యవసాయ క్షేత్రంలో జేసీబీ ద్వారా తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# 23వ జూనియర్ రాష్ట్ర స్థాయి వూషూ పోటీలకు ఎంపికలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఈనెల 18 వ తేదీన అమట్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో రెండవ జూనియర్ రాష్ట్రస్థాయి వూషూ క్రీడల ఎంపికలు అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్సార్ ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, సీనియర్ టిఆర్ఎస్ లీడర్ రఫీ ఖురేషి, మహమ్మద్ తాజమల్, గన్ షూటింగ్ డైరెక్టర్ మహమ్మద్ హాజరయ్యారు. ఈ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి మొత్తం 22 జిల్లాల నుంచి 195 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో 50 మంది (అమ్మాయిలు, అబ్బాయిల, క్రీడాకారులను ఎంపిక చేశారు. ఇందులో 15 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించి రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉండగా, 7 బంగారు, 6 రజత పతకలు సాధించి హైదరాబాద్ రెండవ స్థానంలో, 7 బంగారు, 1 రజత పతకం సాధించి నిజామాబాద్ జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. ఎంపిక చేసిన 50 మంది క్రీడాకారులు జూలై 26 నుంచి 31వ తేదీలలో కోయింబత్తూరు, తమిళనాడు రాష్ట్రంలో జరిగే 23వ జూనియర్స్ జాతీయ స్థాయి వూషూ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొననున్నారని అమెచ్యూర్ వూషూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఒమర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర స్థాయి న్యాయ నిర్ణేతలు, జిల్లా కోచ్ లు, క్రీడాకారులు తల్లి, దండ్రులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం ఆలయంలో పద్మావతి అమ్మవారు, శ్రీ శ్రీనివాసుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా, వేద పండితుల మంత్రోచ్చారణతో, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఏరియా జిఎం అయితు మనోహర్, ఆయన సతీమణి సవిత దంపతులు, పట్టణ ప్రముఖులు హాజరై, కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్య గోవర్ధనగిరి అనంత ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో బ్రహ్మోత్సవాలు మే 23 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని ఎల్లందు క్లబ్ బంగ్లాస్ ఏరియా లోని సింగరేణి ఏరియా జిఎం దంపతులు అయితు సవితా- మనోహర్ ల నివాసం నుండి ఎదుర్కోలు కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు, భక్తులు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని యాపల్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని కురుమ రాధమ్మ(60) వృద్ధురాలు మృతి చెందింది. పట్టణ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల కు చెందిన కురుమ రాధమ్మ తన అల్లుడి దశదిన కర్మ కోసం శనివారం పట్టణానికి రాగా, స్థానిక ఇల్లందు క్లబ్ బస్సు స్టాప్ లో బస్సు దిగి, రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేర కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బోధన్ బస్ స్టాండ్ కు ఉత్తమ అవార్డు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ఆర్టీసీ బస్టాండ్ ఉత్తమ అవార్డు ఎంపికైంది. ప్రగతి చక్రం అవార్డులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో బోధన్ బస్టాండు ఉత్తమ బస్టాండ్ గా ఎంపికైనట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉత్తమ అవార్డుతో పాటు 5000 రూపాయల నగదును అందుకున్నట్లు ఆయన తెలిపారు. బస్టాండ్ ఆవరణలో వసతిలో కల్పనతో పాటు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకుగాను అవార్డును అందించినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఆదివారం నాడు ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి జరిగింది సుందరయ్య ఆశయాలని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. సుందరయ్య నగర్ సుందరయ్య పటానికి పూలదండ వేసి జోహార్లు అర్పించాం ఈ దేశంలో మళ్ళీ కుల వ్యవస్థ ఉద్యమిస్తుందని పుచ్చలపల్లి సుందరయ్య కుల నిర్మూలన కోసం అనేక ప్రజాసంఘాల పోరాటాలు చేస్తూ ప్రజలు ఐక్యంగా ఉండాలని ప్రజల ఐక్యత తోటే ఏదైనా సాధిస్తామని అన్నారు. వ్యవసాయ కార్మికులు రైతులు చిన్నాచిత వ్యాపారస్తులు అందరూ కలిసి పెట్టుబడి వ్యవస్థపై పెద్ద ఎత్తున పోరాటం చేయాలి సామాన్య ప్రజలు ఐక్యతగా ఉద్యమిచ్చి బలాన్ని పెంచుకునే సమయంలో కులాల తోటి మతాలతోటి విడదీస్తూ అంటరానితనంగా చూస్తున్న సమాజంలో ఇప్పుడు ఉన్న పాలకులు దాన్ని మరింత ముందుకి తీసుకుపోవాలని కుల విభేదాలతోటి రాజ్యాన్ని ఏలాలని చూస్తున్న పాలకులకు సరైన బుద్ధి చెప్పాలంటే సుందరయ్య యొక్క ఆశయాలనే ముందుకు తీసుకుపోవటమే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ మండల కొత్తపల్లి జిల్లాపరిషద్ ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరుపుకొన్నారు. గత 25 సంవత్సరలాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు కలిసి చిననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అందరు కలిసి ఎవరికి,ఎంత సంతానం. పిల్లలు ఏ స్థాయిలో యున్నారని తెలుసుకొని ఆనంద క్షణాలు గడుపుకొన్నారు. ఇట్టి సమ్మెనలములో అలనాటి విద్యార్థులు గోపురంజిత్, బాల్ రాజ్,శ్రీకాంత్,గంగాధర్,, విష్ణు, రాజేష్, సాయిబాబు, నగేష్,రవి, గంగయ్య,అన్నపూర్ణ, స్వప్న,సుజాత సలీమ,సంతోషి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు..

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

వరంగల్ - ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలికి ఎన్నికలు మే 27 న ఉన్నందున అట్టి ఉపఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ను మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ తేదీ 20.05.2024 నుండి 24.05.2024 వరకు ఉదయం 09.00 నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ఉంటుందని, జిల్లాలో వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం శాసనమండలి ఉపఎన్నికలకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
20-05-2024


# తాగుబోతులకు అడ్డాగా ఎంపీడీఓ కార్యాలయం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ కార్యాలయాల వద్ద అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దనే విచక్షణ కూడా మరిచారు. కొందరు ప్రబుద్దులు. రాత్రి వేళల్లో పర్యవేక్షణ లేకపోవడంతో తాగుబోతులు ఆకార్యాలయాన్ని తాము తాగడానికి అడ్డాగా మార్చుకున్నారు. వివరాలలోకి వెళితే ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు తాగి పడేసిన ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. చీకటి పడిందంటే చాలు ఆ కార్యాలయం ముందు మందు బాబులు వాలిపోయి మద్యం, గుట్కాలు సేవిస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ సీసాలు, గుట్కా ప్యాకెట్లతో దర్శనమిస్తుంది. ప్రక్కనే తహసీల్దార్ కార్యాలయం సైతం ఉంది. శనివారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయంకు వచ్చిన సిబ్బంది, ప్రజలు కార్యాలయం ఆవరణలో ఖాళీ సీసాలను చూసి అవాక్కయ్యారు. పోలీస్ స్టేషన్ కు దగ్గరలో ఉన్న ప్రభుత్వ కార్యాలయం వద్ద ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక మిగతా గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని జనాలు చర్చించుకొంటున్నారు. ఇకనైన సంబంధిత అధికారులు, పోలీసులు ఈ కార్యాలయాలపై నిఘా ఏర్పాటు చేయాలని పలువురు గ్రామస్తులు, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది కోరుతున్నారు.

## ఇల్లందలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అలనాటి గుర్తుగా గురువులతో కలసి విద్యార్థులు పాఠశాలలో మొక్కలు నాటారు. 75 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో పాల్గొన్న బ్యాచ్ మేట్స్ చదువుకునే రొజులను గుర్తుచేసుకుని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆద్యంతం చిన్ననాటి స్మృతులను నెమరువేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యయుడు జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రవికుమార్, శ్రీహరి, శ్రీనివాస్, సూర్యనారాయణ, రమేష్ బాబు, కత్తి కుమారస్వామి, లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ప్రముఖ యోగాగురు పోషాల శ్రీనివాస్, శ్రీపాద రాము, నూక శ్రీధర్, కుమ్మం శోభన్ బాబు, ఉపెందర్, నాగరాజు, వేణు, విద్యాసాగర్, వేణు, రాజు, సారంగపాణి, సురేష్, లావణ్య, దీప, లలిత, జీవనజ్యోతి, సునీత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గుర్తుతెలియని శవం లభ్య



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో ఆదివారం గుర్తుతెలియని శవం లభ్యమైనట్టు రెంజల్ ఎస్ఐ సాయన్న తెలిపారు. గోదావరి నదిలో ఎరుపు, నీలి రంగు నక్కర వేసుకొని వున్న దాదాపు (50 )ఏళ్ల గుర్తు తెలియని మగశవం లభ్యమైనట్టు ఆయన తెలిపారు.తెల్లటి మీసాలు, తెల్లటి గడ్డం కలిగిన వ్యక్తిని ఎవరైనా గుర్తు పట్టినట్టయితే రెంజల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## సునాక్‌కు తిరుగుబాటు ముప్పు



యుకె చదువు అనంతర వీసాకు ఆంక్షలు విధించాలని ప్రధాని రిషి సునాక్ యోచిస్తున్నారని, తన మంత్రులు కొందరి నుంచి తీవ్ర అభ్యంతరాలు ఉన్నప్పటికీ చట్టపరమైన శరణార్థుల సంఖ్యను కట్టడి చేసే యత్నాలలో భాగంగా గ్రాడ్యుయేట్లు తమ డిగ్రీ కోర్సు తరువాత దేశంలో ఉంటూ, రెండు సంవత్సరాల పాటు పని చేసేందుకు అది వీలు కల్పిస్తుందని ఆదివారం ఒక దినపత్రిక వార్త సూచించింది.'ది అబ్జర్వర్' పత్రిక సమాచారం ప్రకారం, గ్రాడ్యుయేట్ రూట్ పథకాన్ని రద్దు చేయాలనే ప్లాన్‌పై సునాక్ క్యాబినెట్‌లో తిరుగుబాటు ఎదుర్కొంటున్నారు. 2021లో ప్రారంభించినప్పటి నుంచి అటువంటి వీసాల సంఖ్యలో అగ్ర స్థానంలో ఉన్న భారతీయ విద్యార్థులలో నుంచి యుకె వర్శిటీలు ఎంపిక చేసేందుకు అది ఉపకరిస్తున్నది. ఈ అంశంపై తిరుగుబాటకు నేతృత్వం వహిస్తున్న వారిలో యుకె విద్యా శాఖ మంత్రి గిలియన్ కీగన్, ఆర్థిక శాఖ మంత్రి జెరెమీ హంట్, విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ కామెరాన్ ఉన్నారు. అటువంటి వీసాలను ఏమాత్రం కుదించినా భారతీయులతో సహా విదేశీ విద్యార్థులకు యుకె అంత ఆకర్షణీయం కాబోదని వర్శిటీ, వాణిజ్య అధినేతలు హెచ్చరించారు.

## వనస్థలిపురంలో ఘనంగా మానియా ది సెలూన్ ప్రారంభోత్సవం

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ నటి యాంకర్ శివ జ్యోతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వనస్థలిపురంలో ఆదివారం మానియా ది సెలూన్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటి యాంకర్ శివజ్యోతి ముఖ్యఅతిథిగా విచ్చేసి మానియా ది సెలూన్ నిర్వాహకులు చేగూరి భాగ్యవతి మల్లేశం లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి యాంకర్ శివ జ్యోతి మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల కస్టమర్ల కోసం వనస్థలిపురంలో మానియా ది సెలూన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ వారి ఆదరాభిమానాలు చూరగొనాలన్నారు. అనంతరం నిర్వాహకులు చేగూరి భాగ్యవతి మల్లేశం మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలను అందరికీ అందుబాటు ధరల్లో అందించడమే తమ లక్ష్యం అన్నారు.

# తాము అభివృద్ధి అంశాలతో అభివృద్ధి సాధిస్తే... బిజెపి, కాంగ్రెస్ సెంటిమెంట్ అంశాలతో ప్రజలను వంచిస్తుంది

**ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పిందేంటి**

**ఇప్పుడు చేస్తుంది ఏంటి ఆలోచించండి**

**అధికార స్వరాలు కాదు దిక్కర స్వరాలు ప్రశ్నించే గళాలు కావాలి**

**టిఆర్ఎస్ మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల రామారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

నిత్యం అబద్ధాలు, తప్పుడు కూతలతో ప్రజలను మభ్యపెట్టి పరిపాలించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించే గళం స్వరాలు కావాలని టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల రామారావు తెలిపారు.జగనన్న శాసనమండలి ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి చెందిన బిట్స్ బిలానిగోల్డ్ మిడిలిస్ట్ రాకేష్ రెడ్డిని పట్టభద్రులు ఎన్నుకుంటారా లేక , నిత్యం అబద్ధాలు అర్ధ సత్యాలతో బ్లాక్ మెయిల్ చేస్తూ దందాలు, స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయా పార్టీలు మారుస్తూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధ్య జరుగుతున్న ఎన్నికలు తెలంగాణ సమాజానికి దిక్సూచిగా మార నున్నాయని బిఆర్ఎస్ మాజీమంత్రి, ఆ పార్టీ కార్యవర్గ అధ్యక్షులు కల్వకుంట్ల రామారావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల శాసనమండలి ఉప ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం గణనీయంగా అభివృద్ధి పరిచిందని ఆయన వెల్లడించారు. అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధిని పరచకుండా ఎన్నికల్లో విజయం సాధించేందుకు కేవలం రామమందిర నిర్మాణం,హిందూ.. ముస్లింలను విభజించి రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తాము ప్రజల, రైతుల సంక్షేమం కోసం చేసిన అభివృద్ధిని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల్లో చెప్పుకోలేక పోవడం తాము ప్రభుత్వంలోకి రాలేక పోయామని ఆయన వివరించారు. అదే భారతీయ జనతా పార్టీ రామ మందిర నిర్మాణం, అక్షింతలను గడప గడపకు పంచి ప్రచారం చేసుకుంటుందని ఆయన ఆరోపించారు, అదే కేసీఆర్ తన ప్రభుత్వ హయాంలో అనేక దేవాలయాలు, గుళ్ళను నిర్మించిందని,, ఆధ్యాత్మిక కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు, అంతేగాక తాము నిర్మించిన రిజర్వాయర్లు, బ్యారేజ్ ల పేర్లు కూడా దేవుళ్ళ పేర్లను పెట్టామని కానీ బిజెపి మాత్రం రాముల వారి గుడి కట్టడం ప్రామాణికంగా భావిస్తుందని ఆయన విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వం భారత దేశంలోని అతిపెద్ద విద్యుత్ థర్మల్ పవర్ కేంద్రాన్ని నిర్మించిందని కేటీఆర్ వివరించారు. అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రచారం కారణంగా తాము ఉద్యోగస్తులను కూడా దూరమయ్యారని ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రజలకు చెప్పింది ఏంటో, రాష్ట్ర ప్రజలు ఆలోచించాలని ఆయన హితవు పలికారు.కెసిఆర్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన నియమాకాలను తన హాయంలో చేపట్టామని రేవంత్ రెడ్డి చెప్పుకోవడం పట్టభద్రుల నోట్లో మరో మారు మట్టి మట్టి కొట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలో 420 హామీలను అమలు చేయకపోతే గల్లా పట్టి బి ఆర్ ఎస్ పార్టీ నిలదీస్తూ ఉంటుందని ఆయన హెచ్చరించారు. గతంలో పట్టభద్రులు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను నాలుగు సార్లు గెలిపించాలని అదే విధంగా ఈసారి కూడా టిఆర్ఎస్ అభ్యర్థి విద్యావంతులు రాకేష్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. బిజెపి అభ్యర్థికి కేవలం రామ మందిరం నిర్మించి నందుల ఓట్లు వేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్ మాడుగుల ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్న గూడూరు మండల కేంద్రంలో సిఐటియు మండల అధ్యక్షులు రహీం పాషా అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది ఆ సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోనిగంటి మోహన్ మాట్లాడుతూ సుందరయ్య అలాగాను పాడు నెల్లూరు జిల్లాలో పుట్టినప్పటికీ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ఉత్తమ పార్లమెంటరీగా తాను ఉన్నటువంటి యావత్ ఆస్తిని ప్రజలకు పంచి పిల్లలు పుడితే స్వార్థం పెరుగుదలని కుటుంబ నియంత్రణ చేసుకొని సమాజమే నా కుటుంబం అనే లాగా ఆనాడు స్వతంత్ర పోరాటంలో తిరిగి భారతదేశం లోపల కార్మిక కర్షిక వర్గ పోరాటాల సమిదగా మిగిలి ఇక్కడున్నటువంటి బూర్జువ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నికార్సుగా నిలబడేటువంటి నేత ఆదర్శప్రాయుడు ఉత్తమ కమ్యూనిస్టు మానవతా విలువలు కలిగినటువంటి నేత సుందరయ్య గారు సుందరయ్య ఈ ప్రాంతంలో సాయిధరైథాంగా పోరాటంలో పాల్గొని దాశరథి ని కూడా ఆనాడు సాయిధరైతాంగ పోరాటంలో కవిగా గాయకునిగా ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలుగా తీర్చిదిద్దునటువంటి మహానేత సుందరయ్య ఆ సుందరయ్య గారికి చిన్న గూడూరు మండల కేంద్రంలో నివాళులర్పిస్తూ ఆయన జీవితాన్ని భవిష్యత్ తరాలకి ఆదర్శప్రాయంగా ఉండటం కోసం సుందరయ్య గారు దక్షిణ భారత కమ్యూనిస్టుమ నిర్మాత కార్మిక కర్షక వర్గ పోరాటాల రథసారథి సుందరయ్య ని నివాళి అర్పించడం కోసం 39వ వర్ధంతిని మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కందుకూరు సుధాకర్, పి రాంబాబు, సిఐటి మండల కమిటీ సభ్యులు బియాకన్నా, టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో బారులు తీరిన భక్తులు

ఏడుకొండలపైన కొలువు తీరిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు కావడంతో, ప్రస్తుతం వర్షాలు పడి వాతావరణం చల్లబడడంతో, అంతేకాదు వారాంతం నేపథ్యంలో తిరుమల స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వెళ్తున్నారు. దీంతో క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. ఇక భక్తులు రోడ్లపై మూడు కిలోమీటర్ల మేర బారులు తీరారు. శనివారమే తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగగా ఆదివారం నాడు ఈ సంఖ్య మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ప్రస్తుతం క్యూ కాంప్లెక్స్ లు, నారాయణగిరి షెడ్ లతోపాటు రింగు రోడ్డు మీదుగా అక్టోపస్ భవనం వరకు మూడు కిలోమీటర్ల వరకు భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరి ఎదురుచూస్తున్నారు. ఇక తిరుమలకు భక్తుల రద్దీ పెరగడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు అందిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ టిటిడి చర్యలు చేపట్టింది. మరికొన్ని రోజుల పాటు వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీ కొనసాగుతుందని టిటిడి భావిస్తోంది. ఈ క్రమంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల తిరుపతి దేవస్థానం భద్రతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం తిరుమలలో కొనసాగుతున్న రద్దీ నేపథ్యంలో స్వామివారిని దర్శనం చేసుకోవాలని భావించేవారు తిరుమలకు ఇప్పుడు వస్తే ఇబ్బంది పడతారని ఈ విషయాన్ని భక్తులందరూ గమనించాలని చెబుతున్నారు. కాస్త రద్దీ తగ్గాక తిరుమలకు రావటానికి ప్లాన్ చేసుకోవాలని అంటున్నారు. ఇదిలా ఉంటే నిన్నటికి శనివారం తిరుమలలో 71,510 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 43 వేల 1999 మంది తలనీలాలు సమర్పించారు. శనివారం శ్రీవారి హుండీ ఆదాయం 3.63 కోట్లు కాగా, శనివారం క్యూ కాంప్లెక్స్ లు అన్ని నిండిపోయి, శిలాతోరణం వరకు భక్తులు దర్శించుకోవడానికి క్యూలైన్లలో వేచి ఉన్నారు. శనివారం స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పట్టిందని టిటిడి అధికారిక వెబ్ సైట్ లో వెల్లడించింది.

TIMES OF VARTHA (20-05-24)f_times of varha main (13-2).qxd 5/20/2024 6:25 AM Page 5



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
20-05-2024



## నిర్వహణ భారం.. అప్పుల మయం..

(మొదటి పేజీ తరువాయి)..



గ్రామ పంచాయతీలకు నిదుల విడుదల లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు. పైగా గ్రామాలలో త్రాగునీటి కొరత, పారిశుధ్య నిర్వహణలో సమస్యలు రావద్దని, ఇందుకు గ్రామ పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలని హుకూం జారీ చేస్తుండడంతో గ్రామ కార్యదర్శులు దిక్కతోచని స్థితిలో అప్పులు చేయాల్సిస్తుంది. జనరల్ ఫండ్ నిధులను కరెంటు బిల్లులకు చెల్లించాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తేవడంతో వాటికే ఆ నిధులు సరిపోతున్నాయని స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలే ఇవ్వలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి నిర్వహణ బాధ్యత పంచాయతీలదే అని ప్రభుత్వం చెప్పడంతో గత 2, 3 నెలలుగా పంచాయతీలు తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. వాటి నిర్వహణ ఖర్చులకూ తమ జేబుల్లో నుంచి పెట్టాల్సి వస్తున్నదని కార్యదర్శులు వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయటం లేదని తెలిపారు. కేంద్ర నిధులతో సమానంగా గత ప్రభుత్వం నిధులను విడుదల చేయడంతో అనేక పంచాయతీలు జాతీయస్థాయి అవార్డు సాధించాయి. కాని ప్రస్తుతం జనరల్ ఫండ్ నిధులను కరెంటు బిల్లులకు చెల్లించాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తేవడంతో వాటికే ఆ నిధులు సరిపోతున్నాయని స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి నిర్వహణ బాధ్యత పంచాయతీలదే అని ప్రభుత్వం చెప్పడంతో గత 2, 3 నెలలుగా పంచాయతీలు తాగునీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. వాటి నిర్వహణ ఖర్చులకూ అప్పులు చేసి పెట్టాల్సి వస్తున్నదని కార్యదర్శులు వెల్లడించారు. దీనికి నిదర్శనం ఎడపల్లి మండలంలోని వివిద గ్రామ పంచాయతీలు. ఈ మండలంలోని 17 గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామాలలో వివిధ పనుల నిర్వహణ కోసం అప్పులు చేసి లక్షలాది రూపాయలు ఇప్పటికే వెచ్చించారు. ఎడపల్లి గ్రామ పంచాయతీలో మూడు లక్షల రూపాయలు, ధర్మారం గ్రామ పంచాయతీలో రూ.25 వేలు, పోచారం గ్రామ పంచాయతీలో రూ.25 వేలు, జానకంపేట్ గ్రామ పంచాయతీలో రూ.3 వేలు, ఏఆర్‌పి క్యాంప్ గ్రామ పంచాయతీలో రూ.30 వేలు, బ్రాహ్మణ పల్లి గ్రామ పంచాయతీలో రూ.45 వేలు, వడ్డేపల్లి గ్రామ పంచాయతీలో రూ.50 వేలు, ఎమ్మెస్సి ఫారం గ్రామ పంచాయతీలో రూ.30 వేలు, జైతాపూర్ గ్రామ పంచాయతీలో రూ.లక్షా50 వేలు, ఠాణాకలాన్ గ్రామ పంచాయతీలో రూ.80 వేలు, మంగల్పహాడ్ గ్రామ పంచాయతీలో రూ.18 వేలు, జంలం గ్రామ పంచాయతీలో రూ.22 వేలు, కుర్నాపల్లి గ్రామ పంచాయతీలో లక్షరూపాయలు, బాపునగర్ గ్రామ పంచాయతీలో రూ.50 వేలు,అంబం గ్రామ పంచాయతీలో రూ.70 వేలు, నెహ్రూ నగర్ గ్రామ పంచాయతీలో రూ.60 వేలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పు చేసి గ్రామ పంచాయతీ నిర్వహణకు ఖర్చు పెట్టారు. ఇలా ఖర్చు పెట్టిన నిదులు తమకెప్పుడిస్తారో, ఇక పై మరెన్ని అప్పులు చేసి గ్రామ పంచాయతీల నిర్వహణకు ఖర్చు పెట్టాలో అన్న మానసిక ఆందోళనకు కార్యదర్శులు గురవుతున్నారు. ఇకనైన ప్రభుత్వం తమ పరిస్థితి ఆందోళనకరంగా మారకముందే నిధుల విడుదల చేపట్టాలని ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు కోరుతున్నారు.

## నేటి నుంచి టెట్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టిఎస్ టెట్) 2024 పరీక్షలు సోమవారం నుంచి ప్రా కానున్నాయి. ఈ నెల 20 నుంచి జూన్ 2వ తేదీ వరకు టెట్ పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానం లో టెట్ పరీక్ష జరగనున్నది. రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు టెట్ కన్వీనర్ వెల్లడించారు. టెట్ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 80 పరీక్షా కేంద్రాలు ఏర్పా టు చేయగా, మేడ్చల్ జిల్లాలో అత్యధికంగా 25 కేంద్రా లు, రంగారెడ్డి జిల్లాలో 17, కరీంనగర్‌లో 8, ఖమ్మంలో 8 కేంద్రాలు ఏర్పాటు చేశారు. హన్మకొండ జిల్లాలో నాలు గు, హైదరాబాద్, మహబూబ్‌నగర్, సిద్దిపేట, సూర్యాపేటలో జిల్లాకు రెండు కేంద్రాల చొప్పున ఏర్పాటు చేయగా, అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మెదక్, వ రంగల్‌లో జిల్లాకు ఒకటి చొప్పున కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 20 నుండి టెట్ పేపర్ 2, ఈ నెల 30 నుండి టెట్ పేపర్ 1 పరీక్ష నిర్వహించనున్నారు. ఉద యం 9 నుంచి 11.30 వరకు సెషన్ 1, తిరిగి మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు సెషన్ 2 పరీక్ష ఉంటుంది. టెట్‌కు మొత్తం 2,86,386 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, పేపర్ 1కు 99,958 దరఖాస్తులు, పేపర్ 2కు 1,86,428 వచ్చాయి. పేపర్ 2కు అత్యధికంగా నల్గొండ జిల్లాలో 9,162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ములుగు జిల్లాలో 1,888 మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే పేపర్ 1కు వికారాబాద్ జిల్లాలో అత్యధికంగా 5,879 మంది దరఖాస్తు చేసుకోగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యల్పంగా 771 మంది దరఖాస్తు చేసుకున్నట్లు కన్వీనర్ తెలిపారు. 2016లో టెట్‌కు 3.40 లక్షల దరఖాస్తులు రాగా, 2017లో 3.29 లక్షలు, 2022లో 3.79 లక్షలు, 2023లో 2.83 దరఖాస్తులు వచ్చాయి.

### జూన్ 12న ఫలితాలు

టెట్ ఫలితాలను జూన్ 12వ తేదీన విడుదల చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012 నుంచి, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత 2015 నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్షను విద్యాశాఖ ని ర్వహిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు 2.50 లక్షల మంది అభ్యర్థులు టెట్‌కు అర్హత సాధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్‌సిలో టెట్‌కు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. దీంతో కొత్తగా బి.ఇడి, డి.ఇడి పాసైన అభ్యర్థులతోపాటు గతంలో టెట్ పాసైన వారు సైతం మార్కులు పెంచుకునేందుకు ఈ పరీక్ష నిర్వహించిన ప్రతిసారీ రాస్తుంటారు.

# ఓటరే దేవుడు..ఎవరిని గెలిపిస్తాడో..?

- ఎన్నికల ఫలితాలపై అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్..
- ఉమ్మడి మెదక్ జిల్లాపై భారీగా బెట్టింగులు



టైమ్స్ ఆఫ్ వార్త – మెదక్ జిల్లా ప్రతినిధి

ఓటర్ల తీర్పు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. జూన్ 4న అభ్యర్థుల భవితవ్యం వెల్లడి కానున్నది. విజయం ఎవరిని వరిస్తుందనే సర్వత్రా చర్చ సాగుతోంది. పోలింగ్ సరళిని బట్టి ఎవరికి వారు తమకు తోచింది చెబుతున్నారు. తమ అంచనాలను వెల్లడిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో విజయం ఏకపక్షమేనని ప్రచారం జరుగుతుండగా, మరికొన్ని నియోజకవర్గాలపై మాత్రం ఒక అంచనాకు రాలేకపోతున్నారు. మరోవైపు గెలుపోటములపై బెట్టింగ్ జోరందుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఎవరు గెలుస్తారు? ఏ పార్టీకి ఎన్నిసీట్లు వస్తాయి? ఏ అభ్యర్థికి ఎంత మెజార్టీ వస్తుంది? అనే అంశాలపై బెట్టింగ్ జరుగుతున్నది. రాష్ట్రంలో ఏ పార్టీ మెజార్టీ సాధిస్తుందనే దానిపైనా పందేలు నడుస్తున్నాయి. కేవలం పట్టణాల్లోనే కాకుండా గ్రామస్థాయిలోనూ బెట్టింగ్ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తున్నది.

### బీఆర్ఎస్‌పై పెడితే ట్రిబుల్..

హైదరాబాద్ కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, నల్లగొండ, భువనగిరి, పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, చేవెళ్ల, మహబూబాబాద్‌లో విజయం సాధిస్తుందని బెట్టింగ్ జరుగుతున్నది. బీజేపీ కరీంనగర్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, నిజామాబాద్, మెదక్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, జహీరాబాద్, భువనగిరిలో విజయంపై బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ మెదక్, సికింద్రాబాద్, చేవెళ్ల, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి నియోజకవర్గాలపై బెట్టింగ్ చేస్తుండగా, ఎక్కువగా మెదక్, చేవెళ్లపైనే పందేలు కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు.. కాంగ్రెస్, బీజేపీపై పెడితే లక్షకు లక్ష.. అదే బీఆర్ఎస్‌పై లక్ష పెడితే డబుల్, ట్రిబుల్ ఇస్తామంటూ బెట్టింగ్ నడిపిస్తున్నారని సమాచారం.


రూ.50 వేల నుంచి ఆ పైగా బెట్టింగ్‌లు నడుస్తున్నాయి.

### బీఆర్ఎస్ నేతల్లో కనిపించని క్లారిటీ

గతంలో బీఆర్ఎస్ నేతలు తమ పార్టీ ఎన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని సెగ్మెంట్ల పేరుతో సహా చెప్పేవారు. ఓట్ల మెజార్టీపైనా క్లారిటీ ఇచ్చేవారు. అది ఇప్పుడు రివర్స్ అయింది. బీఆర్ఎస్‌పై చర్చించకుండా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నింటిలో విజయం సాధిస్తాయనే విషయాన్ని చెబుతుండటం గమనార్హం. పార్టీ ఓట్లు డైవర్ట్ అయ్యాయని ప్రచారం నేపథ్యంలో నేతలు సైతం స్పష్టత ఇవ్వలేకపోతున్నారు. ఎన్ని స్థానాల్లో గెలుస్తామనే ధీమాను సైతం వ్యక్తం చేయడం లేదు. పార్టీ అధిష్టానం మాత్రమే రెండు జాతీయ పార్టీలకంటే ఎక్కువ సీట్లు వస్తాయనే ధీమాను వ్యక్తం చేస్తోంది తప్ప క్లారిటీ మాత్రం ఇవ్వడం లేదు.

### ఏపీ ఎన్నికలపైనా ఆసక్తి..

మరోవైపు.. ఏపీ రాజకీయాలపైనా జోరుగా పందేలు నడుస్తున్నాయి. హైదరాబాద్‌లో ఏపీ ప్రజలు ఎక్కువగా నివసిస్తుండటం, గతంలో లేని విధంగా ఈసారి ప్రత్యేక వాహనాలు అద్దెకు తీసుకొని పోయి మరీ ఓటు వేయడం గెలుపోటములపై ఈసారి మరింత ఆసక్తి పెరిగింది. విశాఖ ఉత్తరం, పశ్చిమ, మాడుగుల, పెందుర్తి వంటి నియోజకవర్గాలపై ఎక్కువ పందేలు సాగుతున్నట్లు సమాచారం. అదేవిధంగా భీమిలి, గాజువాక, విశాఖ ‘సౌత్’ వంటి నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులకు వచ్చే మెజారిటీపై బెట్టింగ్ కడుతున్నారని సమాచారం. మరోవైపు ఏపీలో ప్రభుత్వ ఏర్పాటు అంశంపై మాత్రం 2:1 నిష్పత్తిలో బెట్టింగ్ జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కూటమికి, వైసీపీకి వచ్చే ఎంపీ స్థానాలపై కూడా పందేలు కొనసాగుతున్నాయి. మళ్లీ జగన్ ఎక్కువ సీట్లలో గెలుస్తారని కేటీఆర్ పేర్కొనడంతో.. ఎక్కువ మంది వైసీపీ గెలుపుపై పందేలు కాస్తున్నారని సమాచారం.



## ఆఖరి విడతల్లో మహాలక్ష్మి అస్త్రం



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల్లో ఆరవ, ఏడవ విడత పోలింగ్‌కు ముందు మహిళలను విస్తృతంగా ఆకర్షించడంపై కాంగ్రెస్ మ రింతగా దృష్టి కేంద్రీకరించింది. తమ ప్రతిపాదిత ‘మహాలక్ష్మి’ పథకానికి విస్తృత ప్రచారం లక్ష్యంగా పార్టీ 40 లక్షల పైచిలు కు కరపత్రాలు పంపిణీ చేయాలని యోచిస్తున్నట్లు, ఆ పథకం కింద పేద కుటుంబం నుంచి ఒక మహిళకు ఏటా లక్ష రూపాయలు ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ‘తీవ్ర సం క్షో భం’నేపథ్యంలో దేశంలోని మహిళలు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, వారి కోసం పార్టీ ప్రతిపాదిత ‘మహాలక్ష్మి ప థకం’ వారి జీవితాల మెరుగుదలకు దోహదం చేస్తుందని కాం గ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ క్రితం వారం ఒక వీడి యో సందేశంలో సూచించారు. ‘పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి ఏడాది మేము లక్ష రూపాయలు ఇవ్వగలమని కాం గ్రెస్ ‘మహాలక్ష్మి’ పథకం గ్యారంటీ ఇస్తోంది’ అని ఆమె తన వీడి యో సందేశంలో తెలిపారు. ఆరవ, ఏడవ దశలకు మందు దేశవ్యాప్తంగాపోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో ‘మహాలక్ష్మి’ పథకంపై ప్రధాన దృష్టితో కాంగ్రెస్ 40 లక్షలకు పైగా కరపత్రా లు పంపిణీ చేయనున్నదని ఆ వర్గాలు తెలియజేశాయి. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం ఢిల్లీలో ఒక ర్యాలీ లో ప్రసంగిస్తూ, ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ ఉద్దేశించిన మహాలక్ష్మి పథకం గురించి ప్రస్తావించారు. జూలై 1న పేద మహిళలు తమ ఖాతాలను సరి చూసుకున్నప్పుడు ‘మ్యాజిక్’గా రూ. 8500డిపాజిట్ అయినట్లు కనుగొంటారని రాహుల్ ఇంతకుముందు ఒక బహిరంగ సభలో చె ప్పారు. ప్రతి నెల మొదటి తేదీన ఇది జరుగుతుందని ఆయన తె లిపారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర స మయాల్లో పలువురు మహిళలు రాహుల్ గాంధీని కలుసుకుని తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారని, ఆ తరువాత మ హాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రతిపాదించిందని పార్టీ వర్గాలు వివరించాయి. కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఐదు ప్రధాన గ్యారంటీల్లో మహాలక్ష్మి ఒకటి. ‘బేషరతు నగదు బదలీగా ప్రతి పేద భారతీయ కుటుంబానికి ఏటా లక్ష రూపాయలు ఇచ్చేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ తీర్మానించింది. స్వల్ప ఆదాయ కుటుంబాలలోని పేదలను గుర్తిస్తారు’ అని కాంగ్రెస్ మేనిఫెస్టో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఆరవ విడత పోలింగ్ ఈ నెల 25న, ఏడవ, ఆఖరి విడతపోలింగ్ జూన్ 1న జరగనున్నాయి. వోట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.

## నేడు ఐదోదశ పోలింగ్..

(మొదటి పేజీ తరువాయి)..

రవిదాస్‌మల్హోత్రా పోటీకి దిగారు. మంత్రిగా పనిచేసిన మల్హోత్రా ప్రస్తుతం లక్నో సెంట్రల్ అసెంబ్లీ స్థానం ఎమ్‌ఎల్‌ఎగా ఉన్నారు. కీలకమైన స్థానాల్లో రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పోటీగా బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ రంగంలో ఉన్నారు. అమేథీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కిషోరి లాల్ శర్మతో ఎస్‌పి రవిదాస్ మెహ్రోత్రా పోటీ పడుతున్నారు. ముంబై నార్త్ నుంచి బీజేపీ అభ్యర్థి పీయూష్ గోయల్ కు పోటీగా కాంగ్రెస్ అభ్యర్థి భూషణ్ పాటిల్ బరిలో ఉన్నారు. ముంబై నార్త్ సెంట్రల్ నుంచి బీజేపీ అభ్యర్థి ఉజ్వల్ నికాంతో కాంగ్రెస్ అభ్యర్థి వర్షాగైక్వాడ్ పోటీ పడుతున్నారు. కైసర్‌గంజ్ నుంచి బీజేపీ అభ్యర్థి కరణ్ భూషణ్ సింగ్, ఎస్‌పి అభ్యర్థి రామ్‌భగత్ మిశ్రా పోటీ పడుతున్నారు. హాజీపూర్ నుంచి ఎల్‌జెపి అభ్యర్థి చిరాగ్ పాశ్వాన్‌తో ఆర్‌జెడి అభ్యర్థి చంద్రరామ్ ఢీకొంటున్నారు. శరణ్ నుంచి ఆర్‌జెడి అభ్యర్థి లాలూ ప్రసాద్ కుమార్తె రోహిణీ ఆచార్య, బీజేపీ అభ్యర్థి బి రాజీవ్ ప్రతాప్ రూడీ పోటీ పడుతున్నారు. బారాముల్లా నియోజకవర్గంలో ఎన్‌సి అభ్యర్థిగా ఒమర్ అబ్దుల్లాతో పీపుల్స్ కాన్ఫరెన్స్ అభ్యర్థి సజాద్‌లోనీ పిడిపి అభ్యర్థిగా మీర్ మొహమ్మద్ ఫయాజ్ పోటీ పడుతున్నారు. బారాముల్లా నియోజకవర్గంలో 17.37 లక్షల ఓటర్లలో 500 మంది కన్నా ఎక్కువ సంఖ్యలో శతాధిక వయోవృద్ధులు ఉండడం విశేషం.

ఏప్రిల్ 19న జరిగిన మొదటి దశ పోలింగ్ 21 రాష్ట్రాల్లో 102 నియోజకవర్గాల్లో జరిగింది. ఏప్రిల్ 26న 13 రాష్ట్రాలకు సంబంధించి 89 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. మే 7న మూడోదశలో 12 రాష్ట్రాల 94 స్థానాలకు పోలింగ్ జరిగింది. మే 13న నాలుగో దశలో 10 రాష్ట్రాల్లోని 96 స్థానాలకు పోలింగ్ జరిగింది.ఒడిశా లోని 35 అసెంబ్లీ నియోజక వర్గాలకు పోలింగ్ఒడిశా లోని 35 అసెంబ్లీ నియోజక వర్గాలకు కూడా సోమవారం పోలింగ్ జరగనుంది. ఒడిశా అభ్యర్థుల్లో బీజేడీ అధ్యక్షుడు , ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రంగంలో ఉన్నారు.లక్నోలో అసెంబ్లీ ఉప ఎన్నికలక్నో తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక జరుగుతుంది.

## సూపర్ సన్‌రైజర్స్
## పంజాబ్ కింగ్స్‌పై అదిరే విజయం

### ఛేదనలో అభిషేక్, క్లాసెన్, నితీశ్ జోరు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

పంజాబ్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 215 పరుగుల లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే ఊదేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచేందుకు తన చేతుల్లో ఉన్న పని చేసేసింది. భారీ ఛేదనలో ట్రావిశ్ హెడ్ (0) నిరాశపరిచినా.. అభిషేక్ శర్మ (66, 28 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), హెన్రిచ్ క్లాసెన్ (42, 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), నితీశ్ కుమార్ రెడ్డి (37, 25 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు), రాహుల్ త్రిపాఠి (33, 18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) కదం తొక్కటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ అలవోక విజయం సాధించింది. పంజాబ్ కింగ్స్ ఏ దశలోనూ సన్‌రైజర్స్‌ను ఇరకాటంలో పడేయలేకపోయింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 214 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభుసిమ్రన్ సింగ్ (71, 45 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు), రోసో (49, 24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), అథ్వర (46, 27 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. పంజాబ్ కింగ్స్ 14 మ్యాచుల్లో తొమ్మిదో పరాజయంతో సీజన్‌ను ముగించగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ గ్రూప్ దశలో 14 మ్యాచుల్లో ఎనిమిదో విజయంతో పాయింట్ల పట్టికలో టాప్-2 నిలిచేందుకు ఎదురుచూస్తుంది!. ఛేదనలో ధనాధన్ అర్థ సెంచరీ సాధించిన సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మ ‘మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్’గా నిలిచాడు.

215 ఊదేశారు : ప్లే ఆఫ్స్ ముంగిట సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ లక్ష్యాన్ని ఊదేసింది. ప్రమాదకర ఓపెనర్ ట్రావిశ్ హెడ్ (0) తొలి బంతికే నిష్క్రమించినా.. సన్‌రైజర్స్ దూకుడు తగ్గలేదు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (66)తో కలిసి రాహుల్ త్రిపాఠి (33) పవర్‌ప్లేలో దంచికొట్టాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో త్రిపాఠి పవర్‌ప్లేలో చెలరేగాడు. నెమ్మదిగా మొదలెట్టిన అభిషేక్ శర్మ.. పంజాబ్ కింగ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఐదు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 21 బంతుల్లోనే అర్ధ సెంచరీ బాదిన అభిషేక్ శర్మ ఛేదనను లాంఛనం చేశాడు. రాహుల్ త్రిపాఠి, అభిషేక్ శర్మ నిష్క్రమించినా.. నితీశ్ కుమార్ రెడ్డి (37), హెన్రిచ్ క్లాసెన్ (42) అదరగొట్టారు. క్లాసెన్ తనదైన శైలిలో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో విశ్వరూపం చూపించగా.. నితీశ్ కుమార్ రెడ్డి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మూడు సిక్సర్లు, ఓ ఫోర్‌తో ఆకట్టుకున్నాడు. ఆఖరు ఓవర్లో 4 పరుగులు అవసరం కాగా.. అబ్దుల్ సమద్ (11 నాటౌట్), సన్వీర్ సింగ్ (6 నాటౌట్) తొలి బంతికే లాంఛనం ముగించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066